# నిశ్శబ్దమే ఆయుధం

మౌన ముద్ర
ప్రతిధ్వనిస్తుంది.
ఆ నిశ్శబ్దం
శూన్యం కాదు,
దాగిఉన్న శబ్దమది,
గురిపెట్టిన శక్తి అది,
గాఢమైన ఆలోచన అది.
మాటల వలలలో చిక్కుకోక,
మనసును గెలుచుకునే మంత్రమది.

మౌన ముద్ర
ప్రకాశిస్తుంది.
కోపానికి  ఔషధమది,
వివేకానికి  కవచం అది.
రాజనీతికి  తంత్రమది,
నాయకత్వానికి దారి అది.

మౌన ముద్ర
మన్నస్సుకు గోచరిస్తుంది.
భయాన్ని కలిగించే యంత్రమది,
అనుమాన జ్వాలలను రగిలించే నిప్పు అది.
దాని అర్థాన్ని వెదికిస్తూనే,
కుతంత్రాన్ని కక్కించే దివ్య మంత్రమది.

మౌన ముద్ర
ప్రతిబింబిస్తుంది.
నియంత్రణ నేర్పే పాఠమది,
మనసు స్థిరత్వం చూపించే అద్దమది.
నిశ్శబ్దంతోనే నిశ్శబ్దంగానే
గెలిచే యుద్ధమది.
నీ చేతిలో ఉన్న అజేయ ఆయుధమది.

ఓ మౌనముని ముందు
మాటలతో చిందులేస్తూ
చేతులతో  కత్తి తిప్పుతూ
గంతులేస్తున్నాడొకడు.
అతని మాటల్లో
తడిలో పుట్టిన
ఖాళీ ప్రతిధ్వని
స్పష్టంగా వినిపిస్తుంది,
అతని చేతల్లో
పాడిలో మెలిగె జీవం
స్పష్టంగా కనిపిస్తుంది.

కానీ —
ఎల్లపుడూ మౌనం పాపమే,
దానికీ ధర్మం ఉంది, హద్దు ఉంది.
అన్యాయం ఎదుట మౌనం
అన్యాయానికి సహకారం, పాపం.
నిజం దాచే మౌనం మోసం,
హృదయాన్నికాపాడే మౌనం ప్రేమ.
మాటలకన్నా మౌనం గొప్పది,
జాగ్రత్తగా వాడినప్పుడు మాత్రమే.
*
విజయ్ చంద్ర